# అహరోను మరియు ఇతర ఆరాధన నాయకులు

పిల్లలకు బోధించేవారు W2b పాఠం చదివి అధ్యయనం చేయాలి.

**నేపథ్యం:** ఇశ్రాయేలీయుల మొదటి ప్రధాన యాజకుడు అహరోను.. అతడు మోషే యొక్క సోదరుడు. ప్రజల పాపాల నిమిత్తం అహరోను దేవునికి బలులర్పించేవాడు. అతడు గొర్రెలను ఇతర పవిత్ర జంతువులను బలిగా అర్పించేవాడు.అతడు వాటి గొంతుకోసి ప్రజలందరి పాపాల పరిహారం నిమిత్తం వాటిని దహనబలిగా అర్పించేవాడుఈనాడు యేసే మన నిమిత్తం అర్పించబడిన దేవుని గొఱ్ఱెపిల్ల. మన పాపాల పరిహారం నిమిత్తం ఆయన వధించబడ్డాడు.

## 1. మీ సంఘం సరియైన విధానంలో ఆరాధించేలా చూడడానికి సిద్ధపడండి.

### ఆరాధన యొక్క ఏడు ప్రాముఖ్యమైన అంశాలు తెలుసుకొండి.

దాదాపుగా అన్ని సంఘాలు ఈ ఏడు రకాల ఆరాధన కార్యక్రమాలను అనుసరిస్తాయి. అయితే వాటిని వివిధ రకాలుగా చేయవచ్చు లేదా వేరు వేరు క్రమంలో చేయవచ్చు. కొంతమంది వారానికి ఒకసారి ఆరాధనకు కూడుకొంటే ఇతరులు తరుచుగా కూడుకోవచ్చు.



1. స్తుతించి కృతజ్ఞతలు చెల్లించడం.
2. ప్రార్థించడం.
3. దేవుని వాక్యం నేర్చుకోవడం.
4. ఇవ్వడం.
5. మన పాపాలను ఒప్పుకొని దేవుడు క్షమించాడన్న నిశ్చయత కలిగి ఉండడం.
6. రొట్టె విరుచుట (ప్రభురాత్రి భోజనం).
7. సహవాసాన్ని ఆనందించడం.

- లూకా 6:38లో యేసు ఏ రకమైన ఆరాధన చేయమని ఆజ్ఞాపించాడు?
- ఆదికాండం 18:20లో అబ్రాహాము ఏ రకమైన ఆరాధన చేశాడు?
- 2 సమూయేలు 22:47లో దావీదు ఎటువంటి ఆరాధన చేశాడు?
- నెహెమ్యా 8:1–3లో ఇశ్రాయేలీయులు చేసిన ఆరాధన ఎటువంటిది?
- నెహెమ్యా 9:2లో ఇశ్రాయేలీయులు చేసిన ఆరాధన ఎటువంటిది?
- నిర్గమ 12:1–14లో ఏ రకమైన ఆరాధన కార్యక్రమం వివరించబడింది?
- కీర్తన 133లో ఉన్న ఆరాధన ఎటువంటిది?

*(జవాబులు : 1) ఇవ్వడం, 2) ప్రార్థించడం, 3) స్తుతి, 4) దేవుని వాక్యం, 5) పాపాలను ఒప్పుకోవడం, 6) ప్రభురాత్రి భోజనం, 7) సహవాసం.*

*ఎన్నో శతాబ్దాలుగా దేవుని బిడ్డలు ఈ ఆరాధన కార్యక్రమాలు పాటించారు.*

- యేసు ఈ లోకంలోకి రాకముందు పాత నిబంధనలోని యూదులు సినగోగులలో ఈ ఆరాధన కార్యక్రమాలను ఆచరించేవారు.
- యేసు ప్రభువు మరియు పరిశుద్ధాత్ముడు ఆ కార్యక్రమాలకు లోతైన అర్థాన్ని ఇచ్చారు.
- అపొస్తలుల బోధ యేసు యొక్క త్యాగపూరిత మరణం మరియు జీవదాయకమైన పునరుత్థానములపై కేంద్రీకృతమై ఉంటుంది.

- అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయములోని యెరూషలేం సంఘం మొదలుకొని ఇప్పటి వరకు క్రైస్తవులందరు ఈ కార్యక్రమాలను పాటిస్తున్నారు.
- దేవుడు నిర్దేశించిన ఈ ఆరాధనా కార్యక్రమాలను పాటించిన సంఘాలన్నీ స్థిరంగా నిలబడ్డాయి. మరియు హింసించబడినా, అభివృద్ధి చెంది విస్తరించాయి.
- ఈ ఆరాధన కార్యక్రమాలను నిర్లక్ష్యం చేసిన సంఘాలు కూలిపోయాయి లేదా ఎవరైనా వారి మీద దాడిచేసినా లేదా అబద్ధపు బోధ ప్రకటించినా నిలబడలేక నశించిపోయాయి.
- కొన్ని సంఘాలు ఈ కార్యక్రమాలను ఏదో అలవాటు ప్రకారం లేదా ఆచార ప్రకారం చేస్తాయి. ధూపంవేసి ప్రార్థనలు పఠించి కేవలం పెదవులతో అన్ని వల్లిస్తారు. హృదయాలతో ఆరాధించరు. మరికొన్ని సంఘాలు హృదయ పూర్వకంగా చక్కటి స్తుతి ఆరాధన జరిపిస్తాయి.
- ప్రజలు పాటలతో, నాట్యంతో, నిలబడి, మోకరించి, ముఖం నేలమీద మోపి, కొన్నిసార్లు నిశ్శబ్దంగా, కొన్నిసార్లు గట్టిగా మరికొన్నిసార్లు సాక్ష్యాలతో, నాటికలతో దేవున్ని స్తుతించినట్టుగా దేవుని వాక్యం చెప్తుంది. దేవుడు బాహ్యరూపాలకు, ఆడంబరాలకు విలువనివ్వడు. మనం హృదయ పూర్వకంగా ఆయనను ఆరాధించినంత వరకు అవన్నీ లెక్కలోకిరావు.
- దేవున్ని ఆరాధించడం కొరకు చాలా సంఘాలు కీర్తనల గ్రంథం నుండి కీర్తన చదువుతారు లేదా పాడుతారు. దేవుని గుణగణాలను వర్ణిస్తూ ఆయన చేసిన పనులను బట్టి. ఆయన శక్తిని, న్యాయాన్ని, ప్రేమను, దయను, విశ్వాస్యతను పరిశుద్ధతను వర్ణించే కీర్తనను ఎన్నుకోవాలి.
- దేవున్ని స్తుతించడానికి మనకు సహాయంచేసే కీర్తనల గ్రంథంలోని కొన్ని వాక్యభాగాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి.

| | | | |
|---|---|---|---|
| 8:1 | 66:1–4 | 98:1–3 | 111:1–4 |
| 9:1–2 | 81:1–2 | 100:1–3 | 117:1–2 |
| 29:1–2 | 93:1–2 | 103:1–6 | 136:1–26 |
| 47:1 | 95:1–3 | 106:1–2 | 148:1–14 |

**2. మీ జతపని వారితో కలిసి వారమంతటి కొరకు కార్యక్రమాలను తయారుచేసుకొండి.**

మీ సంఘం అవసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

- ఆరాధన అయిపోయిన తర్వాత క్రొత్తవారిని భోజనానికి ఆహ్వానించండి.
- నాటికలను ప్రదర్శించడంలో సహాయపడమని పిల్లలను కోరండి. ఇంకా సంఘ ఆరాధనకు రాని పిల్లలయినా ఫర్వాలేదు.
- ఆరాధన సమయంలో ప్రదర్శించడానికి ఆరాధనను వివరించే పదాలను వ్రాసిన అట్ట ముక్కలను లేదా బ్యానర్‌లను తయారు చేయండి.
- ఇంకా సంఘ ఆరాధనకురాని స్నేహితుల ఇండ్లకు వెళ్ళి అక్కడ ప్రార్థించి ఆరాధించండి.


**3. మీతోటి సేవకులతో కలిసి ఆరాధన సమయం కొరకు కార్యక్రమం తయారుచేయండి.**

సందర్భానికి మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

- కీర్తనల గ్రంథం నుండి కొన్ని వచనాలను చదవడం లేదా పాటలా పాడడం ద్వారా దేవున్ని స్తుతించాలి మరియు ప్రార్థించాలి.
- పోయిన వారంలో జరిగిన పనిని గూర్చిన నివేదికలను మరియు సాక్ష్యాలను చెప్పమని కోరండి.

యేసు ఈలోకంలోకి రాక ముందు ఆరాధన అంటే ఎలా ఉండేదో వివరించండి.

- పాత నిబంధన ఆరాధనను వర్ణిస్తానని చెప్పాలి.
- ఒక సహాయకున్ని మీతో పాటు బయటకు రమ్మని అడగండి. మీరు తిరిగి లోపలికి వచ్చేటప్పుడు అతడు ఒక గొర్రెపిల్లలా చేతుల మీద మోకాళ్ళ మీద నడస్తూ 'బా' అని అరుస్తూ రావాలి. అతన్ని ఒక త్రాడుతో కట్టి బలవంతంగా లాక్కొస్తున్నట్టు నటించాలి.
- ఒక వ్యక్తిని 'అహరోను' పాత్ర ధరించమని కోరాలి. కొన్ని కట్టెలు సిద్ధంగా ఉంచాలి. గొర్రెను ముఖం నేల వైపు ఉండేలా చూడాలి.



**Israelite uncut stone altar**

- మీ చేతులు గొఱ్ఱెపిల్ల (వ్యక్తి) తలపై ఉంచి "నేను నా పాపాలను, మరియు కుటుంబం పాపాలను ఒప్పుకుంటున్నాను."అనాలి.
- గొర్రె గొంతును చీల్చినట్టుగా నటించమని చెప్పాలి. అతడలా చేస్తున్నప్పుడు మీ మీద రక్తం చిందించినట్టుగా నటించాలి. చేతులు విదిలిస్తూ "అబ్బా అంతా రక్తం" అని అనాలి.
  "భయపడిన పశువులు ఎలా అరుస్తున్నాయో వినండి"
  "రక్తం వాసన గొఱ్ఱెల వాసన" చూడండి.
  "అబ్బా కళ్ళలో పొగ" అని అనాలి.
- తర్వాత ఇది ఆరాధన అంటారా ? అని అడగండి.(సభ్యులు జవాబు చెప్పాలి)
- అది చాలా విభ్రాంతికరమైంది మరియు అసహ్యకరమైంది ఎందుకు ?ఎందుకంటే మన పాపాలు కూడా దేవుని దృష్టిలో మిక్కిలి అసహ్యకరమైనవి. అయితే పాపాలకు ప్రాయశ్చితం చేసే ప్రక్రియ ఏమి మారలేదు. మన పాపాలను పరిహరించడానికి దేవునికి నిర్ధోషరక్తం అవసరమైంది.
- ఇలా అడగండి "మనం ఆరాధనకు వెళ్ళేటప్పుడు ఒక గొర్రె పిల్లను ఎందుకు తీసుకొని వెళ్ళము? విశ్వాసులు జవాబు చెప్పేలా చూడండి.ఒక వేళ వారు సరిగ్గా జవాబు చెప్పలేకపోతే మీరు వివరించండి. "ఈ లోకమంతటి పాపాలను తొలగించగల శాశ్వతమైన దేవుని గొర్రె పిల్ల యేసు ప్రభువు. 1 కోరింథి.10:16లో చెప్పబడినట్టుగా ప్రభురాత్రి భోజనంలో రొట్టెతిని ద్రాక్షారసం త్రాగడం ద్వారా మనం నిర్ధోషమైన పరిశుద్ధమైన శాశ్వతమైన దేవుని గొర్రెపిల్ల రక్తమాంసాలలో పాలుపంచుకున్న వారమౌతాము.

తాము తయారుచేసుకొన్న నాటికను ప్రదర్శించమని పిల్లలను అడగండి దాని విషయమై ప్రశ్నలు తయారు చేయమని పెద్దలను కోరండి.

ప్రత్యేకమైన **ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి, వస్త్రాలు ధరించకుండా రాజు యొక్క వివాహ విందుకు వచ్చిన వ్యక్తి కథ చెప్పండి (మత్తయి 22:1–14) ప్రత్యేకమైన వస్త్రాలు అంటే దేవుడు తన పరిశుద్ధతతో విశ్వాసులమైన మనలను కప్పుతాడు. మనం మన పాపాలను దేవుని ఎదుట ఒప్పుకొని ఆయనిచ్చే పాపక్షమాపణను పొందినప్పుడల్లా దేవుని యొక్క ప్రత్యేక వస్త్రంతో కప్పబడతాం.

ప్రభు సంస్కారంలో పాల్గొనకముందు మనమాపని చేయాలి. ప్రభు సంస్కారంలో పాల్గొనడమనేది, విశ్వాసులమైన మనం క్రీస్తు ప్రభువుగా ఆయనను శాశ్వత జీవంలో పెండ్లాడబోయే సమయంలో జరిగే గొప్ప వివాహ విందులో పాల్గొనడాన్ని సూచిస్తుంది.

**కంఠత వాక్యం :** యోహాను 4:24.

వారమంతటి కొరకు మీరు తయారుచేసిన పనుల ప్రణాళికను ప్రకటించండి.

ఇద్దరు లేదా ముగ్గురు ఒక గుంపుగా కూడి, ఒకరికొకరు సహాయం చేసుకోవాలి, ప్రార్థించాలి. మరియు ప్రణాళికలను నిర్ధారించుకోవాలి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net